రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

# ముఖ్య మంత్రి అవినీతి కేసులో హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం ఏమి చేయాలి

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

కాంగ్రెస్ పార్టీ, శ్రీ వీరభద్ర సింగ్ అవినీతి ఆరోపణల విషయంలో నిస్సిగ్గుగా వ్యవహరించ దలిచారు. శ్రీమతి సోనియా గాంధి, శ్రీ రాహుల్ గాంధి ఈ నిశ్శబ్దం వెనుక తలదాచుకొంటున్నారు. శ్రీ వీరభద్ర సింగ్, ఎవరైనా నాపై ఎఫ్.ఐ.ఆర్. వేసి ఆరోపణలను నిరూపించండి చూద్దాం, అని సవాలు చేస్తున్నారు.

ఆయనపై ఉన్న మొదటి ఆరోపణలను సి.బి.ఐ. ఇప్పటికే విచారిస్తున్నది. అది స్టీలు కంపెనీలో దొరికిన డయరీలలో 'వి.బి.ఎస్.' అని పేర్కొన్న వారి తాలూకు వివరాలను గురించి. రెండవ ఆరోపణ, సిమ్లా లోని బ్యాంకు ఖాతాలో రూ. 5.5 కోట్లు జమచేయడం, దానిని శ్రీ ఆనంద్ చౌహాన్ అనే అతను శ్రీ వి.బి. సింగ్, ఆయన కుటుంబ సభ్యుల తరపున ఎల్.ఐ.సి. పాలసీలకుగాను తరలించడంపైన ఉన్నది. నాకు తెలిసిన వివరాల ప్రకారం, ఈ కేసును కూడా సి.బి.ఐ. విచారిస్తున్నది.

మూడవ ఆరోపణ, ఆయన ఒక విద్యుత్ కంపెనీతో చేసిన లావాదేవీలపై ఇంకా విచారణ జరిపి, నిరూపించాల్సి ఉన్నది. శ్రీ వి.బి. సింగ్ గారు, ఆయన కుటుంబ సభ్యులు, వారి కంపెనీ ఆ విద్యుత్ కంపెనీ వ్యవస్థాపకులనుండి వడ్డీలేని రుణాలను పొందారు. ఆ విద్యుత్ కంపనీకి హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వంతో ఉన్న లావాదేవీలలో కంపెనీకి లబ్ది కలిగించే విధమైన ఆదేశాలను జారీచేసింది. ఇప్పుడు అందుబాటులో ఉన్న సాక్ష్యాల ప్రకారం ఆ రణాలను ఇచ్చిన కంపెనీ యెక్క గ్రూపు సంస్థలోని మరో కంపెనీలో వాటా కొనుగోలు చేయడానికి వాడినట్టు తెలుస్తున్నది. ఆ డబ్బును రకరకాలుగా చేతులు మార్చినట్టు కూడా తెలుస్తున్నది.

అవినీతి నిరోధక చట్టం లోని సెక్షన్ 11 ప్రకారం ప్రభుత్వాధికారి తన విధుల నిర్ణయాలకు సంబంధించిన ప్రభుత్వ లావాదేవీలతో సంబంధం ఉన్న వారి దగ్గర తాను లేక తనకు సంబంధించిన వారుగానీ, ఎటువంటి వస్తురూపంలోనో లేక ఇతర రూపంలోనో లబ్ది పొందితే వారు శిక్షార్హులు. అటువంటి నేరానికి వారికి 5 ఏండ్లవరకు శిక్షార్హులు. ఆ

విద్యుత్ కంపెనీ హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వంతో లావాదేవీలు చేస్తున్నదని తెలిసికూడా, ముఖ్య మంత్రి, ఆయన సతీమణి ఆ వడ్డీ లేని రుణాలను పొందారు. ఈ లావాదేవీలు కూడా అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13(1)(b) ని ఉల్లంఘిస్తున్నాయి. ఈ సెక్షను క్రింద కూడా ప్రభుత్వాధికారి తన విధుల నిర్ణయాలకు సంబంధించిన ప్రభుత్వ లావాదేవీలతో సంబంధం ఉన్న వారి దగ్గర తాను లేక తనకు సంబంధించిన వారుగానీ, ఏ వస్తువునైనా దాని ధర చెల్లించకుండా పొందితే వారు శిక్షార్హులు. వడ్డీ లేని రుణాన్ని దానికి బదులుగా చెల్లింపులు లేకుండా పొందడం అనేది ఒక విలువైన వస్తువును పొందడం లాంటిదేనని తెలిసిన విషయమే.

అవినీతి నిరోధక చట్టం లోని సెక్షన్ 20 ఆ చట్టంలోని అత్యంత కట్టుదిట్టమైన అంశం. దాని ప్రకారం, ప్రభుత్వాధికారి ఆయన జీతం కాకుండా ఇక ఏ ఇతర విలువైన వస్తువును పొందినా అది లంచంగానే పరిగణింప బడుతుంది. అది ఏ విధంగా లంచం కాదో అది నిరూపించాల్సిన బాధ్యత ఆ ప్రభుత్వాధికారిపై పడుతుంది. అందువలన దానిని నేను ఈ కేసును తెరిచి, మూసిన కేసుగా అభివర్ణించాను. ఎందుకంటే హిమాచల్ ప్రదేశ్ పోలీసులు వారి ముఖ్య మంత్రిపై ఉన్న కేసును సరిగ్గా విచారించాలేరని తెలుసిన విషయమే. సి.బి.ఐ. డైరెక్టరుకు డిసెంబరు 29, 2013 నాడు నేను వ్రాసిన ఉత్తరం ఒక ఎఫ్.ఐ.ఆర్. గా పరిగణింప బడుతుంది. ఈ కేసును విచారించేందుకు ఢిల్లీ ప్రత్యేక పోలీసు (స్థాపన) చట్టం సెక్షన్ 6 క్రింద ఆ రాష్ట్ర ప్రభుత్వ అనుమతి పొందాల్సి ఉంటుంది. ఆ అనుమతిని ఇచ్చి, ఆ కేసులో విచారణ జరిపేందుకు తోడ్పడాల్సిందిగా హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాన్ని నేను సవాలు చేస్తున్నాను.

★★★★★